పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన 2

సంపుటి : 01 | సంచిక : 285 | వరంగల్ | మంగళవారం, 18 ఆగస్టు 2026 | పేజీలు : 02

బండి సాయన్న గౌడ్,
గోపా రాష్ట్ర అధ్యక్షుడు

సామాజిక న్యాయానికి స్ఫూర్తి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- నేటి తరానికి రాజ్యాధికార చైతన్యం
- ట్యాంక్ బండ్‌పై ఒక చారిత్రాత్మక ఘట్టం
- నేడు ఆవిష్కృతం కానుంది.
- గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్

పాలకుర్తి వాణి, జనగామ : సుమారు 376 సంవత్సరాల క్రితం, 1650 ఆగస్టు 18న తెలంగాణ గడ్డపై ఒక మహోన్నత వ్యక్తిత్వం ఆవిర్భవించింది. ఆయనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి.

పాపన్న నాటిన సామాజిక న్యాయ విత్తనం

17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న, అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన పోరాటం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది.

మనిషికి గౌరవం ఉండాలి.

అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలి.అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పించాలి. అధికారంలో అందరికీ భాగస్వామ్యం ఉండాలి. అందుకే నేటికీ బహుజన సమాజానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక చారిత్రక వీరుడు మాత్రమే కాదు; ఆత్మగౌరవానికి ప్రతీక, సామాజిక న్యాయానికి స్ఫూర్తి, సమానత్వానికి చిహ్నం. గోల్కొండతో సహా అనేక కోటలపై తన ప్రభావాన్ని స్థాపించిన పాపన్న సైనిక ప్రతిభతో పాటు తన కాలంలోని రాజకీయ వ్యవస్థలను సవాలు చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయనతో అనుబంధం ఉన్న ఖిలాషాపూర్ కోటను చారిత్రక వారసత్వ కట్టడంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టడం కూడా ఆయన చారిత్రక ప్రాధాన్యతకు నిదర్శనం.

ఊరు వాడా పాపన్న జయంతి

ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలి. ఆయన చరిత్రను యువతకు పరిచయం చేయాలి. విద్యార్థులకు ఆయన పోరాట స్ఫూర్తిని తెలియజేయాలి. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యం వంటి విలువలపై చర్చలు నిర్వహించాలి. గౌడ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, సమాజ హితం కోసం మనమందరం పునరంకితం కావాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు బండి సాయన్న గౌడు పిలుపునిచ్చారు. ట్యాంక్‌బండ్‌పై ఆవిష్కృతం కానున్న ఈ చారిత్రక ఘట్టం కేవలం ఒక విగ్రహం లేదా ఒక స్మారక చిహ్నానికి సంబంధించిన కార్యక్రమంగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి కొత్త చైతన్యానికి ప్రతీకగా నిలవాలి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన స్ఫూర్తి బాటలో నడుద్దాం.

శ్రీ సోమేశ్వర ఆలయంలో శ్రావణమాసం పోటెత్తిన భక్తులు

పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగాం జిల్లా పాలకుర్తిలోని పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి సోమవారం, నాగుల పంచమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు అర్చనలు కోడె ముక్కలు చెల్లించుకున్నారు స్వామివారికి గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకంతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజ నాగరాజు, ఆలయ సిబ్బంది సరోజన,రాములు, రమేష్ భక్తులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయల్లో ప్రజావాణి

జనగామ, పాలకుర్తి వాణి : జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. తొలిసారిగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో మొదటి రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణిలో పలు సమస్యల మీద మండలంలోని ప్రజలు ఎంపీడీవోకు ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మార్వో సరస్వతి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సందడి..





బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

పాలకుర్తి, పాలకుర్తి వాణి : కల్యాణ లక్ష్మి పథకం పై బిఆర్ఎస్ పార్టీ కన్నెర చేసింది. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రధాన రోడ్డుపై బైఠాయించి సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న కుట్రపూరిత వైఖరిని మానుకోవాలని నేతలు హెచ్చరించారు. రైతు బీమా పెంచుతున్న అని చెప్పి రైతు బీమా కట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతులకు సాగునీరు విడుదల చేయాలన్నారు. వీరమనేని సోమేశ్వరరావు, కడుదుల కరుణాకర్ రెడ్డి, కమ్మగాని విజయ నాగన్న గౌడ్, పోశాల వెంకన్న, బానోత్ మహేందర్, గాదపాక కిరణ్ పాల్గొన్నారు.

ప్రతి గర్భిణుల వివరాలను నమోదు చేయాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పాలకుర్తి వాణి, జనగామ : జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్ర త్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆరోగ్య శాఖ అధికారులు, ప్రోగ్రాం అధికారులతో జిల్లా కలె

క్టర్ సందీప్ కుమార్ ఝా గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341